ఘనంగా అంబేడ్కర్ జయంతి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి

పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు

రాజేంద్రనగర్ నియోజకవర్గవ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ వల్లే దేశంలో ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



నివాళులర్పిస్తున్న రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, కార్పొరేటర్లు



హైదర్షాకోట్‌లో రక్తదానం చేస్తున్న యువకులు



అంబేడ్కర్ చౌరస్తా వద్ద మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు



మంచిరేవుల చౌరస్తాలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు



నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నేతలు



మున్సిపల్ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న కమిషనర్,అధికారులు, సిబ్బంది



వట్టినాగులపల్లిలో నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి



గండిపేటలో నార్సింగి కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, నాయకులు



పుప్పాలగూడలో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు



బండ్లగూడలో పరీక్షలు చేయించుకుంటున్న రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్



మణికొండ శివాజీనగర్‌లో అంబేడ్కర్ యూత్ నాయకులు



నివాళులర్పిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నాయకులు



రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్డీ కమాన్ వద్ద అన్నదానం చేస్తున్న బీ అజేయ్‌రాజ్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు



మణికొండలో నివాళులర్పిస్తున్న రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



బండ్లగూడలో పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పాల్గొన్న సంఘం సభ్యులు

సమస్యల పరిష్కారానికి కృషి

మణికొండ: హైదరాబాద్ నగర శివారు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల్లోని సమస్యలపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని, రాబోయే రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, లింక్ రోడ్లు, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పలు సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు జితేందర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడి

22 నాన్ డ్యూటీ మద్యం బాటిళ్ల స్వాధీనం

రాజేంద్రనగర్: శంషాబాద్ ప్రాంతంలోని ఓ ఫామ్‌హౌస్‌పై ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి 22 నాన్ డ్యూటీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... నగరానికి చెందిన రిషబ్ మద్యం పార్టీ కోసం ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకున్నాడు. శంషాబాద్‌లోని అవిన్య సంఘీ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన ఆ పార్టీలో నాన్ డ్యూటీ లిక్కర్ వినియోగిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో శనివారం రాత్రి ఫామ్‌హౌస్‌పై దాడి చేసి 22 బాటిళ్ల నాన్ డ్యూటీ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. రిషబ్‌తోపాటు అతని అసిస్టెంట్ జ్యోతి, ఫామ్‌హౌస్ యజమాని ప్రేమ్‌సింగ్, సూపర్‌వైజర్ నర్సింహను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. నాన్ డ్యూటీ మద్యాన్ని వినియోగించినా, విక్రయించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. విందు, వినోదాల్లో మద్యాన్ని వినియోగిస్తే తప్పనిసరిగా ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, పన్ను చెల్లించిన మద్యాన్ని మాత్రమే వినియోగించాలన్నారు.



పట్టుబడిన మద్యం బాటిళ్లను చూపుతున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్



గేటెడ్ కమ్యూనిటీ ప్రజలతో మాట్లాడుతున్న సంగీతారెడ్డి

మోదీ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

మణికొండ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని దాన్ని కొనసాగించేందుకు రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి సంగీతారెడ్డి కోరారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మై హోం అవతార్, విజిలింగ్ వుడ్స్ గేటెడ్ కమ్యూనిటీల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాని మోదీ కష్టపడ్డారని, ఆయనను ప్రోత్సహించేందుకు గేటెడ్ కమ్యూనిటీల నుంచి ప్రతిఒక్కరూ తరలివచ్చి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భిక్షపతియాదవ్, కోకాపేట కౌన్సిలర్ ఆర్. ఆదిత్య రెడ్డి, గేటెడ్ కమ్యూనిటీల సంక్షేమ సంఘాల నాయకులు, నివాసితులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ

శంషాబాద్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భజనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్. గణేశ్‌గుప్తా, పట్టణాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు అజయ్, వై.కుమార్, మేకల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంతం కన్వెన్షన్‌లో 'సోషల్' మీటప్



మీటప్‌లో పాల్గొన్న ఇన్‌స్టాగామ్ ఇన్‌ఫ్లూయెన్స్

మణికొండ: హైదరాబాద్ బిగ్గెస్ట్ ఇన్‌స్టాగామ్ ఇన్‌ఫ్లూయెన్స్ మీటప్‌ను హైదరాబాద్ నగర శివారు గాలిదొడ్డిలోని అంతం కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని 75 మంది ప్రముఖ ఇన్‌స్టాగామ్ వాడకందారులు పాల్గొన్నారు. అనేక బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్న వారంతా ఏడాదికి ఒకసారి ఇలా కలిసి తమ అనుభవాలను పంచుకుంటున్నారు. అందులో భాగంగా ఆదివారం నాలుగో వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి పలు ప్రముఖ సంస్థలు సహకారాన్ని అందించాయి. కార్యక్రమాన్ని కిరణ్‌సాహా నిర్వహించగా, ప్రముఖులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయరూ..



రోడ్డు అడ్డంగా మట్టికుప్పలు, ఇటుక రాళ్లు

అత్తాపూర్ : రోడ్డు పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్తాపూర్ నుంచి డాక్టర్స్ కాలనీ మీదుగా లంగర్ హౌస్ వెళ్లేందుకు కొత్తగా రోడ్డు వేస్తున్నారు. అయితే ఇప్పటికే పూర్తి కావాల్సిన పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సకాలంలో పూర్తి కాలేదు. దీంతో ఆ మార్గాల గుండా వెళ్లే వాహనాదారులు 15 రోజులుగా ఇతర మార్గాల గుండా తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. ఇప్పటికైనా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజేంద్రనగర్: శివరాంపల్లి జడ్పీ పాఠశాలలో 2002–2003 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. అలాగే మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు నిరంజన్, శ్రీశైలం, అశోక్ కుమార్, మల్లయ్య, చారి, ఇస్మాయిల్, కిషన్, సురేందర్ రెడ్డి, నాగయ్య, జినాత్ ఉన్నీసా పాల్గొన్నారు.

17న సీతారాముల కల్యాణం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని రాధాకృష్ణ సీతారామ సమేత శ్రీ కుసుమ హరినాథ బాబా మందిరం ఆవరణలో ఈ నెల 17న సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కల్యాణం అనంతరం అన్నదానం, సాయంత్రం ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు.